
# అభ్యుదయం




**మంత్రిగారు** తమ నియోజకవర్గంలోని ప్రజల్ని కలుసుకుని వారి బాగోగులు విచారిస్తూ పర్యటన సాగిస్తున్నారు. ప్రతి ఊళ్లోనూ బహిరంగసభలు ఏర్పాటు చేస్తున్నారు. దారిపొడుగునా రంగు రంగుల తోరణాలు, త్రివర్ణ పతాకాలు కట్టి, ప్రజలు మంత్రిగారికి జయ జయ ధ్వానాలు చేస్తున్నారు. కొందరు స్థానిక సంస్థల తరపున వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. మంత్రిగారు వాటికి తగురీతి సమాధానాలిస్తున్నారు.

ఆయన పది రోజులపాటు పర్యటించి తమ నియోజకవర్గంలోని ప్రజా సంస్థలన్నింటిని కలుసుకుని, వ్యస్థలానికి చేరుకున్నారు. మంత్రిగారితో పాటు చాలామంది కార్యకర్తలు కూడా ఉన్నారు.

తమతో తిరిగిన కార్యకర్తలకు, పట్టణంలోని ప్రముఖులకు ఆ రాత్రి మంత్రిగారు తమ నివాస గృహంలో విందు ఏర్పాటుచేశారు.

వారు ఒకప్పుడు సంస్థానాధీశులైనా, మహాత్ముని ఆదేశానుసారం స్వరాజ్య సమరంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన జాతీయవాది. ఖద్దరు తప్ప మరొక వస్త్రం ధరించరు. నిరాడంబరజీవి. ప్రజల క్షేమమే తమ క్షేమంగా భావించి నిస్వార్థంగా పాటుపడేవారు. స్వతః శాంతిస్వరూపులు.

అలాంటి ప్రజాసేవకులైన మంత్రిగారు ఇచ్చిన విందు మహా పసందుగా ఉంది. విందు పూర్తి అయింది. అతిథులు తాంబూలాలు సేవిస్తూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

తమ హయాములో ప్రజలు ఎంత సుఖంగా ఉన్నారో మిత్రులందరికి తెలిసివచ్చేలా చెప్పమని అతి

**జీవిత పరిస్థితులు నానాటికి మార్పు చెందు తున్నాయి. విజ్ఞానం పెరుగుతూంది. నాగరికత బలుస్తూంది. ఒక మాటలో చెప్పాలంటే ఒక క్షణానికి మరొక క్షణానికి అంతరం అధికంగా ఉంటూంది. కాని మనిషి మాత్రం వస్తుతః మారడం లేదు.**

థుల్లో ఒక సంపన్నులైన వయోవృద్ధుల్ని కోరారు ఆయనకు దాదాపు డెబ్బయి ఏళ్లు ఉంటాయి. వేషన్ని బట్టి బాగా ఉన్నవారేనని తెలుస్తూంది.

మంత్రిలాంటి గొప్పవారు తమ హయాములో ప్రజలకు జరిగిన మేళ్లను గురించి చెప్పమని కోరారు. ఏం చెప్పడమా? అని కాస్సేపు ఆలోచించి తాతగారు చివరికి ఇలా ఆరంభించారు:

"బాబుగారు నామీద పెద్ద భారాన్నే మోపారు! నా జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల్ని గురించి వివరంగా చెబుతాను. వినండి.

"మీ తాతగారి హయాములో మా ఎస్టేటు రాజ భోగాల్ని అనుభవించింది. రాజబంధువులతోను, దాస దాసీలతోను మీ దేవిడీ కలకలలాడుతూ ఉండేది.

"మీ తాతగారిది నిండైన భారీ విగ్రహం. పచ్చటి శరీరం. ఎర్రటి పెద్ద పెద్ద కళ్లతో వాటికి తగ్గ కత్రమీసాలతో వారి నిండైన ముఖంలో రాజఠీవి ఉట్టిపడేది. ఎస్టేటులో ఆయన మాటకు ఎక్కడ ఎదురులేదు.

"ఆయన విలాసాల హమేషా నిషాలో మునిగితేలుతూ ఎస్టేటు వ్యవహారాలు తాబేదార్లకు వదిలివేసి, ఎల్లప్పుడు ఇంగ్లీషు దొరలతో, ఇతర జాగీరుదారులతో కలిసి వేటలతో, విందులతో, వినోదాలతో కాలం గడిపే వారు.

"రెచ్చిపోయిన తాబేదార్లు విచ్చలవిడిగా తమ అధికారాల్ని అమాయక ప్రజలమీద చలాయిస్తూ చండశాసనులు అయ్యారు. పల్లెసీమలలో పన్నుల వసూలు చేయటానికి వారు ఆచరించిన ఘోరాలు కోకొల్లలు.

"కలరా, మశూచిలాంటి అంటురోగాలు వచ్చినప్పుడు సరిఅయిన వైద్యసహాయం లేక పల్లెలకు పల్లెలే నాశనం అయ్యేవి.

"పల్లెటూళ్ళకు పోవటానికి సరిఅయిన మార్గాలు ఉండేవికావు. ఆ ఉన్న గతుకుల బాటలమీద రెండెడ్ల బళ్లు కునుకుతూ నడిచేవి. కొన్ని పెద్దఊళ్లలో మాత్రం కిరసనాయిలు వీధి దీపాలు మినుకుమినుకు మంటూ ఉండేవి. ప్రజల్లో చదువు సంధ్యలు ఆట్టే లేవు. మూఢ విశ్వాసాలు మెండుగా ఉండేవి. కాని ప్రజల్లో దైవభక్తి, పాపభీతిమాత్రం ఉండేది.

"మా తాతగారి పట్టాభిషేకం జరిగినప్పుడు నేను బాల్యావస్థ దాటి యౌవనంలో అడుగు పెడుతున్నాను. అప్పట్లో నేను కోటగోడ కానుకున్న ఒక పూరిపాకలో నివసిస్తూ, చెక్క బొమ్మలుచేసి, అమ్మగా వచ్చిన కొద్ది పైకంతో పొట్ట పోషించుకుంటూ ఏకాకిగా ఉండే వాణ్ణి.

"అవి మంచి వర్షాకాలపు రోజులు, ఒక రోజు ఉదయంనుండి ఏకధారగా వర్షం కురుస్తూంది. సాయంకాలం అయ్యేటప్పటికి వర్షానికి గాలికూడా తోడై పెద్ద తుఫాను రూపం దాల్చింది!

"ఆ రాత్రి నేను నా కొంపలో కిటికీవద్ద నిల్చుని ప్రకృతి విలయతాండవాన్ని పరికిస్తున్నాను. ఉన్నట్టుండి తళుక్కున మెరిసి, ఢామ్మని ఎక్కడో పిడుగు పడింది. ఆ వెలుతుర్లో ఒక స్త్రీ ఆకారం కోటగోడకి ఆనుకుని నిల్చున్నట్టు లీలగా కనిపించింది. నేను వెంటనే ధైర్యంచేసి ఇంట్లోనించి బయటపడి ఆమె దగ్గిరికి వెళ్లాను. నిజంగానే అక్కడ ఒక స్త్రీ నిలబడి ఉంది. ఆమె బట్టలు తడిసి ముద్దఅయ్యాయి. చలికి గజగజ వణుకుతూంది.

"వర్షం ఏమాత్రం తగ్గకుండా కుండపోతగా కురుస్తూనే ఉంది. ఆ పరిసరాల్లో నా పూరి గుడిసె తప్ప మరొక ఆశ్రయం లేదు.

"అప్పటి ఆమె పరిస్థితి చూడగానే నా గుండె ద్రవించి పోయింది. ఆ తుఫాను చీకట్లో ఆమె ఎందుకు అలా ఒంటరిగా నిల్చుని ఉందో నాకు అర్థంకాలేదు.

'ఈ గాలివానలో తడుస్తూ ఎందుకు నిల్చున్నావమ్మా? ఒంటరిగా ఇలాంటి భయంకరమైన చీకట్లో నిలబడడం మంచిది కాదు తల్లీ! నీకు అభ్యంతరం లేకుంటే నా గుడిసెకు వచ్చి తలదాచుకో, అమ్మా. నన్ను నీ సోదరుడుగా భావించి వెంటనే రా చెల్లీ!' అన్నాను ఆప్యాయంగా.

"ఆమె మనస్సులో ఏమనుకున్నదోగాని, నా వెంటనే గుడిసెలోకి వచ్చింది. ఆమెకు దాదాపు పదహారేళ్లు ఉంటాయి. పచ్చటి బంగారువన్నె. తల బాగా తడిసి, అందమైన ఆమె ముఖంమీద నీటిబొట్లు ముత్యాల్లా జారుతున్నాయి.

"ఒక తువ్వాలు, మూతక పంచె ఆమెకు ఇచ్చి తల బాగా తుడుచుకుని చీర మార్చుకోమని చెప్పి నేను గుడిసె బయటికి వచ్చాను.

"అంతలో వర్షం జోరు కొంత తగ్గింది. గొడుగు పట్టుకుని అక్కడికి ఒక ఫర్లాంగుదూరంలో నాకు తెలిసిన ఒక ముసలావిడ ఇంటికి వెళ్లాను. ఆమెతో విషయం అంతా చెప్పి, ఆ రాత్రి ఆ అమ్మాయికి తోడుగా ఉండడానికి ఆమెను వెంటపెట్టుకుని గుడిసె చేరాను.

"ఆ రాత్రి ఆ అమ్మాయికథ ఏమిటో వివరంగా చెప్పమని అడిగాను. దానిమీద ఆమె ఇలా ప్రారంభించింది.

'ఇక్కడికి ఒక ఆమడ దూరంలో మా ఊరు ఉంది. నా చిన్నప్పుడే తల్లి పోయింది. కాని మానాన్న మరొక వివాహం చేసుకున్నారు. నా సవతి తల్లి వచ్చిన కొత్తలో నన్ను ప్రేమగానే చూసేది. కాని ఆమెకు సంతానం కలిగాక నామీద ప్రేమ సన్నగిల్లింది. దానితో నామీద ఈర్ష్య కూడా ఎక్కువ అయింది. చీటికి మాటికి చావు దెబ్బలు కొట్టేది. ఆమె పెట్టే బాధలన్నీ ఓర్పుతో సహించాను.

'కొన్నాళ్లకు నాకు యుక్తవయస్సు వచ్చింది.

## రతన్


**ఆల్బర్ట్ ష్వాయిట్జర్ ఆత్మకథ**

ఆఫ్రికాలో లాంబరీన్ వద్ద గొప్ప ఆసుపత్రి నిర్మించి నిరాధారులైన వేలాది పేదలకు చిర కాలంగా ఉచిత వైద్య సపర్యలు చేస్తూ ఇటీవల అస్తమించిన ప్రపంచ ప్రఖ్యాత మహాత్ముడు, దీనబంధువు, నోబెల్ బహుమాన విజేత అద్భుత స్వీయ చరిత్ర.

కొలది ప్రతులు మాత్రమే మిగిలి ఉన్నవి

రు. 2-50 మాత్రమే పంపండి.

(పోస్టేజి-90 పైసలు- ఉచితం)

**దక్షిణ భాషా పుస్తక సంస్థ,**

26 స్టెర్లింగ్ రోడ్, మద్రాసు-34.



**శుభవార్త**

**డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును.**

మధుమేహము, రక్తపు పోటు, కుష్ఠు, బొల్లి, కేన్సర్, క్షయ. సంతానము లేనివారు గూడ శ్రీ యోగి గారి చికిత్సవలన సంపూర్ణఫలమును బడయగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్సవల్ల దేహములో వున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలయును

**శ్రీ యోగాశ్రమము,**

పి. ఓ. పెదవాల్తేరు, విశాఖపట్టణము.

డాక్టర్ వృత్తిచేయండి



ఇంటి కూర్చొని పోస్టల్ ట్యూషనుద్వారా ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస్థనుంచి హోమియోపతిలో మూడు అత్యున్నతమైన డిగ్రీలు,ఎం. డి. హెచ్., ఎం.ఎస్‌సి. హో మియో గోల్డు మెడల్స్, పొందండి. పేర ,డబ్బు గడించండి. ఉచితపాస్పెక సుకొరకు వ్రాయండి.

IMPERIAL HOMEOPATHIC COLLEGE
(APW), Jammu Tawi-12.



ఇవి చదివేరా?

విద్యాదర్శిని:-మీ పిల్లల బాగుకి పనికొచ్చే కొన్ని వందల ఉపయోగ విద్యా వివరాలు రూ.5-00

చేతిపనులు:- ధనసంపాదనకు పనికొచ్చే అనేక వందలమంచిసరుకులు చేసే సులభ మార్గాలు రూ 3 50

మంత్రశక్తి:-మీకోర్కెలు సిద్ధింపజేసే అనేక మంత్రాల వాటి గొప్ప రహస్యాలు,సాధన మార్గాలు రూ 3-50

జీవిత రహస్యాలు: మీదాంపత్యసుఖానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామ సూత్రాలు రూ 3-50

యువతి:-స్త్రీలను గురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు రూ 3-50

సంతానము:- అవుసరం లేనపుడు గర్భం రాకుండా 60 నవీన సులభ మార్గాలు. రూ. 3-50


పోస్టుఖర్చులుచితం,దేశసేవ ప్రచురణలు,ఏలూరు.
ఆంధ్రకు వ్రాస్తే వి.పి.పోస్టుద్వారా పంపబడును.



ఎంతో రుచిగా ఉంటుంది

లాక్టవిటా

ఆదర్శమైన ఆహార పానీయం.




VITALONE RESEARCH INSTITUTE PRIVATE LTD.
MADRAS-21

ARUNA


# అభ్యుదయం

నన్ను ఆమె బంధువైన ఒక ముసలివాడికి కట్టబెట్టాలని గట్టి ప్రయత్నం చేసింది. అప్పటినించి నా మీద ఎక్కడలేని దయ చూపసాగింది. "ఈ పెళ్లి నాకు వద్దు మొర్రో!" అని మానాన్న దగ్గిర ఎంతో ఏడ్చి మొత్తుకున్నాను. తమ రెండవ భార్య మాట జవదాటలేని మానాన్న 'ఏం లాభంలే'దన్నట్టు నా వైపు అసహాయంగా చూశారు.

'పెద్దలు అందరు చేరి వివాహం మరునాడు ఉదయం జరిగేలా నిశ్చయించారు.

'ఇక ఒక్క రోజు అక్కడ ఉంటే ఆ ముసలివాడికి నన్ను అంటగడతారు. ఆ తరవాత జీవిత పర్యంతం దుఃఖంతో గడపాలి.

'నన్ను పెళ్లికూతుర్ని చేసి మా అమ్మ నగలన్నీ నాకు పెట్టారు. వీలు చూసుకుని నగలతోసహా ఇంటినుండి బయటపడ్డాను. నేను చేసిన సాహసానికి నాకే ఆశ్చర్యం కలిగింది. ఉదయంనుండి వర్షంలో తడుస్తూ దారితప్పి సాయంకాలానికి ఇక్కడికి చేరుకున్నాను.

'ఇక్కడికి అయిదుమైళ్ల దూరంలో మా తల్లివైపు బంధువులు ఉన్నారు. అక్కడికి చేరిపోతే ఈ పెళ్లి తప్పిపోయి నా అదృష్టం ఎలా ఉంటే అలా జరుగుతుందని మొండిధైర్యం చేశాను' అంటూ తన కథ పూర్తిచేసింది.

"అంత లేత వయస్సులో ఆమెకు వచ్చిన కష్టాల్ని గురించి ఆలోచించి చాలా బాధపడ్డాను.

"తెల్లవారగానే బజార్లో ఆమెకోసం బట్టలు కొన్నాను. వాటిని పువ్వుల్లో పెట్టి ఆమెకిస్తూ 'అమ్మాయ్! నాకు నా అన్నవారు ఎవ్వరూ లేరు! కాని ఈ నాటికి ఒక చెల్లెలుగా నా వాకిటికి వచ్చావు. నన్ను నీ అన్నగా భావించి ఇవి తీసుకుని నన్ను సంతోషపెట్టు. నువ్వు ఎక్కడఉన్నా నీకొక అన్నయ్య ఉన్నాడనే విషయం మరిచిపోక క్షేమంగా వెళ్లిరా, తల్లీ!' అంటూ దీవించి సాగనంపాను.

"తరవాత కొన్నాళ్లకి నా వివాహం అయింది. నా వ్యాపారం కూడా వృద్ధి పొందింది. నా పూరిపాక ఉన్న చోటును పెంకుటిల్లు ఆక్రమించింది.

"అప్పుడే మీ తాతగారు చనిపోయి మీ నాన్నగారు పెత్తనానికి వచ్చారు.

"వారు రెండో ప్రపంచ యుద్ధంలో మిలిటరీలో చేరి విదేశాలన్నీ తిరిగి వచ్చారు. వస్తూనే ఎస్టేటు స్వరూపాన్నే మార్చివేశారు.

"మట్టి రస్తాలన్నీ కంకర రోడ్లుగా మారాయి. వీధుల్లో గుడ్డి దీపాలు పోయి గాసులైట్లు వచ్చాయి. ఊరు బాగా పెద్దది అయింది. స్కూళ్ళు తెరిచారు. ప్రజల్లో మూఢ విశ్వాసాలు తగ్గి విజ్ఞానం తలెత్తింది. ఆసుపత్రులు కట్టి రోగాల్ని కొంత అదుపులోకి తెచ్చారు.

"ఆ సమయంలో ఒక రాత్రి జడివాన కురిసింది. పాతిక ఏళ్ల క్రితం అలాంటి వర్షపురాత్రిలో జరిగిన ఆ సంఘటన నా మస్తిష్కంలో తళుక్కున మెరిసింది. అంతలోనే నా అంతరాత్మ నన్ను చూసి వెక్కిరిస్తున్నట్టు నవ్వింది! 'ఎందుకలా నవ్వుతా'వని అడిగాను. దానికి నా అంతరాత్మ చెప్పింది కదా—'ఓరి పిచ్చివాడా! నీబీదరికపు రోజుల్లో ఒక అమ్మాయి నగలతో నీ ఇంటికి వచ్చింది. ఆ నగల్ని ఊడలాక్కుని సాగనంపక, సోదరిలా ఆదరించి మరీ సాగనంపావు!'

"అది జరిగిన కొన్నాళ్లకు మీ నాన్నగారు పోయి మీరు వచ్చారు. ఆ రోజుల్లోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. జమీందారీలు రద్దు అయ్యాయి. మీ దేశభక్తిని చూసిన మీ ప్రజలు మిమ్మలనే ఎన్నుకున్నారు. మీ నిస్స్వార్ధసేవ గుర్తించిన మన ప్రభుత్వం మంత్రిగా చేసింది.


"ఈ ఊరు పట్టణంగా పెరిగింది. ఎన్నో కర్మాగారాలు, కాలేజీలు తెరిచారు. కంకర రోడ్లన్నీ సిమెంటు రోడ్లుగా మారాయి. వాటిమీద రంగు రంగుల కార్లు పరిగెత్తుతున్నాయి. గాసులైట్లు పోయి విద్యుద్దీపాలు వెలిగాయి. వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరిగి పల్లెటూళ్లు ఆర్థికంగా బలపడ్డాయి. ప్రజల్లో రాజకీయ చైతన్యము, పాశ్చాత్య నాగరికత వెల్లివిరిశాయి.

"కుటీర పరిశ్రమలు అభివృద్ధి కావడంతో నా వ్యాపారంకూడా బాగా పుంజుకుంది. పెంకుటిల్లు పడగొట్టి పెద్ద మేడ కట్టుకున్నాను. నా దగ్గిర వంద మంది కార్మికులు పనిచేస్తున్నారు. సంపదతోబాటు సంసారం కూడా పెరిగి సంతోషంగా కాలం వెళ్లబుచ్చుతున్నాను.

"మొన్న వచ్చిన తుఫాను రాత్రి, యాభై ఏళ్ల క్రితం ఇలాంటి గాలివానలో జరిగిన అదే సంఘటన గుర్తుకి వచ్చింది. నా అంతరాత్మ ఈ ముసలిదేహాన్ని

ఛత్రపాణి

చిత్రం—టి. శేషాచలం (బొంబాయి-1)



# వక్రరేఖలు

( ౮ వ పేజీ తరువాయి)

కలగడం లేదు!

"టంగ్. . . ."

తుళ్ళిపడి చూచింది భారతి! బెడ్‌రూంలోనుంచి... బహుశః అగరువత్తుల గ్లాస్ కింద పడి ఉంటుంది! అంటే ఆనంద్ నిద్ర లేచాడన్నమాట! గబగబా లేచి వెళ్ళింది భారతి!

సోఫాలో బోర్లా అస్తవ్యస్తంగా పడుకుని, నిర్లక్ష్యంగా కాళ్ళు పైకి, కిందికీ ఊపుతున్నాడు ఆనంద్! కాస్త దూరంలో టీపాయ్ మీదినించి కిందికి దొర్లిన అగరువత్తుల గ్లాసు పందిరిమంచం దగ్గిరగా దొర్లాడుతూంది!

"ఉదయం తొమ్మిదిన్నర కావొస్తూంది. ఇక లేస్తారా?" భారతి మెల్లిగా భర్త తల నిమురుతూ అన్నది.

నిర్లక్ష్యంగా తల పైకెత్తి చూచాడు ఆనంద్!

ఎంత అందమైన కళ్ళు, ముఖము అయినా, అలా ఎర్రగా, అలసటగా మారితే ఎలాగో ఉంటుంది! చిందర వందరగా ముఖంమీద పడతున్న క్రాపు అతని ముఖాన్ని, కొంతవరకు మాత్రమే మరుగుపరచగలిగింది.

"ఏమంటున్నావ్?" మెల్లిగా అడిగాడు ఆనంద్!

"చాలా పొద్దెక్కింది. ఇక శ్రీవారిని నిద్ర లేపమంటున్నాను.." నవ్వుతూ అంది భారతి.

"అంత రాచకార్యాలేమున్నాయో?"

"ఏమీ లేకున్నా, కనీసం పళ్ళు తోముకోవడం, ఫలహారం పుచ్చుకోవడం, స్నానం చేసి బట్టలు మార్చుకోవడంలాటి అవరోధాలు కొన్ని ఉన్నాయిగా!"

"ఊహూఁ! నా కిప్పుడు లేచే ఓపికా లేదు! పళ్ళు తోముకోనూలేను! బెడ్ కాఫీ పట్టుకురా!"

"ఇప్పుడా! పదిగంటలుకావస్తూంటే బెడ్‌కాఫీయా" భారతిలో సహనం నశించి పోతూంది.

"ఊఁ ఇప్పుడే! అలా ఆశ్చర్యపోతావేం? బెడ్‌కాఫీ తాగడం తప్పంటావా?"

"ఛఛ్ఛే! తాగడంకూడా తప్పుకాదు మీ ఉద్దేశ్యంలో! కానీ, నాకిలాటి పద్ధతులంటే అసహ్యం! ఎంత శ్రీమంతులమయినా కావచ్చు! కాలు కదపకుండా కావలసిన వస్తువులన్ని మన దగ్గిరికే నడిపించగల సామర్థ్యము, తాహతు మనలో ఉండి ఉండవచ్చు! కాని, మానవులకు అవసరమైన ఆరోగ్యవిధులను కొన్నిటినైనా అనుసరించకపోవడం అసహ్యం కాదా?"

"ఇంతకి నువ్వనేదేమిటి?" అసహనంగా ప్రశ్నించాడు ఆనంద్.

"పళ్ళు తోముకోండి! కాఫీ పట్టుకువస్తాను! ఇదుగో, మీరింత ఓపిక లేనివారు కాబట్టే, బెడ్‌రూం పక్కనే బాత్‌రూం కట్టించేశారు మామయ్య! ఒక్క అడుగు నడవండి. బ్రష్షు, టూత్‌పేస్టు, సోపు అన్నీ అక్కడే అమిర్చాను. ఊఁ, ఇదిగో, నా చెయ్యి పట్టుకుని నడవండి!. . ." భారతి నవ్వుతూ వచ్చి, ఆనంద్ చెయ్యి పట్టుకుంది!

ఒక్కసారిగా విదిలించి కొట్టాడు!

"ఈ వెర్రివేషాలు నా దగ్గిర వెయ్యకు భారతీ! నీ కింత పట్టుదలయితే నాకేనా లేనిది? పో! కాఫీ పట్టుకురా!"

పేలవంగా నవ్వింది భారతి.

"నాకేం పట్టుదల బావా! అహఁ పొరబాటు. పట్టుదలెందుకండీ నాకు? పళ్ళన్నీ వచ్చాక, పసిపిల్లలకయినా పళ్ళు తోముకోకుండా ఏదీ తినడానికి, తాగడానికి ఇవ్వరు పెద్దవాళ్ళెవరైనా! అలాటిది అన్నీ తెలిసిన మనం. . . ."

"ఈ ఉపన్యాసాలు చాలుగాని, కాఫీ తెస్తావా లేదా?"

భారతి క్షణంసేపు భర్త ముఖంలోకి చూచింది. తీవ్రంగా ఉన్న ఆ మొండిపట్టుదల అంతా అర్థమయిపోయిందామెకు! మరి కాస్సేపు తను మౌనం వహిస్తే, కాఫీ తాగకుండానే వెళ్ళిపోతారు! ఇక ఈ పూట భోజనానికి కాదు సరికదా, రేపయినా ఇంటికి వస్తారనేది అనుమానమే! ఏ క్లబ్బులోనో, ఏ స్నేహితుడి ఇంట్లోనో, ఆ రెండు కాకుంటే, ఏ హోటల్‌రూంలోనో రెండు మూడు రోజులు గడిపేస్తారు! అందరికి ఫోన్‌చేసి కూపీ తీసి, జాడ తెలుసుకుని వెళ్ళి, బతిమాలుకుని, ప్రార్థించి కారులో కూర్చోబెట్టుకుని రావలసిన దుర్గతి తన కెన్నిమార్లో పట్టింది గతంలో! అంత రభసా ఎందుకు!

"మణీ! మణీ! అయ్యగారు లేచారు! కాఫీ, టిఫిను పట్టుకురా!" కేక వేసింది భారతి.

మణి ట్రేలో కాఫీ, టిఫిను పట్టుకువచ్చి, టీపాయ్‌మీద పెట్టి వెళ్ళిపోయాడు.

"ఇంకా నువ్వు తీసకోలేదూ?" రెండో కాఫీ కప్పు, ఫలహారం ప్లేటు చూస్తూ అడిగాడు.

"ఊహూఁ!"

"పతివ్రతా లక్షణం కాబోలు!" ఆనంద్ నవ్వుతో గది ప్రతిధ్వనించింది!

"ఎలా అంటునా అనకోండి! దయచేసి కాస్త మొహం కడక్కోండి! ఇదుగో, బేసిన్, నీళ్ళు, టవలు ఇక్కడికే పట్టుకువచ్చాను!"

ఆనంద్ వినిపించుకోకుండా గబగబా కాఫీ తాగి వెయ్యడం మొదలుపెట్టాడు.

ఉసూరుమని నిట్టూర్చింది భారతి! మొరవ్రాటి ఆలోచన! పోనీ ఉద్యోంకుని భార్య చందికలాటి ఆప్యాయమేనా బావది!

"మీరు స్నానం చెయ్యవద్దులెండి! వేరే డ్రెస్సు



జగత్కుటుంబి

చిత్రం — కె. వి. దుర్గాప్రసాద్ (విజయవాడ-4)

స్నానం. వేసుకుని వెళుదురుగాని..." అంది భారతి నవ్వుతూ.

"పిచ్చి భారతీ! ఈ నీ బావ మనుసుకునేంతటి తెలివితక్కువవాడు కాడు! అలాగే నీ ఇష్టమే కానియ్! డ్రెస్ తీసిపెట్టు!" ఆనంద్ నవ్వుతూ బాత్‌రూంవైపు సాగిపోయాడు. అయిదు నిముషాల తరవాత ముఖం, కాళ్ళు! చేతులు మాత్రం శుభ్రం చేసుకువచ్చిన అతణ్ణి చూచి, తల వంచుకుంది భారతి! ఆమె తీసి పెట్టిన డ్రెస్ వేసుకుని, వెళ్ళిపోయాడు ఆనంద్.

కాంపౌండ్ గేటు దాటి మలుపు తిరిగి, దూసుకుపోతున్న కారుకింద పడి ఏలిగిపోయినా తన కింత బాధ ఉండదేమో ననిపించింది భారతికి! పీడలలా సాగుతున్న తన జీవితాన్ని గురించి ఎంత పిచ్చిగా, ఎంత మధురంగా ఊహించుకుంటూంది భవాని! పిచ్చిగా నవ్వుకుంది భారతి!

• • •

చూసి వికటాట్టహాసం చేసింది! నాకు కోపం వచ్చి 'పిచ్చిదానిలా నవ్వుతున్నా వెందు'కని నిలవేసి అడిగాను.

"దానికి నా అంతరాత్మ 'ఓరి చచ్చు సన్యాసీ! మంచి యౌవనంలో ఉన్న అందమైన ఆడది చీకట్లో ఒంటరిగా నీదగ్గిరికి వస్తే, మాంచి వయస్సులో ఉన్న నువ్వు ఆ బంగారం లాంటి అవకాశాన్ని జారవిడిచావు! నగలతోబాటు ఆమె యౌవనాన్ని కూడా దోచుకోక పోయావా?' అని అంది."

తాతగారు తన ఉపన్యాసం ముగించి కూర్చున్నారు.

అతిథులతోపాటు మంత్రిగారు కూడా ఆయన చెప్పిన ఉపన్యాసంలోని సారాంశాన్ని అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నారు! ★

"ఒక బాధ్యత వదిలిందన్న తృప్తేకాని, మరో బరువుకూడా నెత్తిన పడుతుందన్న ఊహే లేకపోయింది! నాకు బట్టలు చినిగిపోతే అనుకునే నాథుడు లేడు!.... కాని ఊరికే లిని కూర్చునేవాళ్ళకి, దజన్లకొద్దీ కొని పడేస్తూంటారు. . ."

కళ్యాణి వాగ్బాణాల చివర నిల్చిఉన్న వ్యక్తి ఎవరో పోల్చుకోవడాని కెంతోసేపు పట్టలేదు సుధాకర్‌కు.

"నీసం చెప్పలేదు, వదినా! ప్రభాకరన్నయ్యే పట్టుకువచ్చాడు రెండు చీరెలూను." మామాట్టి కంఠస్వరంలో జాలు స్పష్టంగా వినిపిస్తున్నాయి!

"కళ్యాణీ" రాస్తున్న ఫైల్ పక్కన పడవేసి పెద్దగా అరిచాడు సుధాకర్.

"అదుగో! అప్పుడే ఆయనగారు మండి పడు